## పెళ్లింట విషాదం

- రిసెప్షన్‌కు వెళ్లి వస్తుండగా పెళ్లి బృందం జీపును ఢీకొట్టిన లారీ
- ముగ్గురి మృతి, 10 మందికి గాయాలు
- భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి శివారులో ఘటన
- బాధితులు మహబూబాబాద్ జిల్లావాసులు
- క్షతగాత్రులకు ఎంజీఎంలో చికిత్స

7లో


# ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



జయశంకర్ భూపాలపల్లి

శనివారం 1 నవంబరు 2025











పోతననగర్ లో బురదలో నడుస్తున్న సీఎం



సమ్మయ్య నగర్‌లో నాలాను పరిశీలిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

# ఓదార్చుతూ.. భరోసానిస్తూ..

## నగరంలోని ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి సుడిగాలి పర్యటన

- మొంథా తుఫాను బాధితులతో మమేకం
- ఏం జరిగిందంటూ ఆరా
- సావధానంగా వారి గోడు ఆలకింపు
- ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ
- గోడు వెళ్లబోసుకున్న పలువురు మహిళలు
- వారి నుంచి దరఖాస్తుల స్వీకరణ
- తక్షణ సహాయానికి అక్కడిక్కడే ఆదేశాలు
- నగరంలో రెండు గంటల పాటు సాగిన పర్యటన

హనుమకొండ, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం వరంగల్ నగరంలో సుడిగాలి పర్యటన జరిపారు. మొంథా తుఫాను వల్ల కురిసిన భారీ, అతి భారీ వర్షాలకు వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో ప్రజల కష్టాలను, నష్టాలను పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. వారితో ముచ్చటించారు. ఆవేదనలు, ఆక్రందనలు, కన్నీటిధారలు, నిస్సహాయత గోడులు, రెండు చేతులు జోడించి ఆదుకొండయ్యా.. అంటూ ఆర్థింపులు ముఖ్యమంత్రి పర్యటనలో ఆద్యంతం కనిపించిన కన్నీటి దృశ్యాలు. నగరంలోని సమ్మయ్యనగర్, కాపువాడ, పోతననగర్ ప్రాంతాల్లో సీఎం రాకకోసం ఎన్నో గంటల ముందే బాధలతో బరువెక్కిన గుండెలతో ఎదురుచూశారు. వరదతాకిడికి దెబ్బతిన్న తమ ఇళ్ల ముందు వేచి ఉన్న బాధితులు, ముఖ్యంగా మహిళలు సీఎంను చూడగానే ఒక్కసారిగా ఘొల్లుమన్నారు. కన్నీటి పర్యంతం అయ్యారు. సీఎం దగ్గరగా వెళ్లి తమ బాధలను చెప్పుకునేందుకు ప్రయత్నించారు. మరికొంత మంది ఏకంగా కాళ్లమీద పడబోయారు. వారందరినీ రేవంత్ రెడ్డి వారించి పరామర్శించారు. అధైర్యపడకండి.. నేనున్నాను.. మీమ్మల్ని ఆదుకుంటాను.. అని భరోసా ఇచ్చారు.

తొలుత ఏరియల్ సర్వే అనంతరం సీఎం నేరుగా హనుమకొండలోని సమ్మయ్యనగర్ ముంపు ప్రాంతానికి వెళ్లారు. కారులో అక్కడికి చేరుకోగానే అప్పటివరకు ఆతృతతో ఎదురుచూస్తున్న బాధితులు ఆయనను చుట్టుముట్టారు. వరద బీభత్సం వల్ల తాము పడ్డ కష్టాలను ఏకరువు పెట్టారు. సీఎం ఆ ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్లను, కూలిపోయిన ఇళ్లను చూశారు. కూలడానికి సిద్ధంగా ఉన్న ఇద్దరు వరద బాధితులు ఇళ్లలోకి వెళ్లారు. సలేంద్ర రమాదేవి ఇంటిలోకి వెళ్లి ఇంటి పరిస్థితిని చూసి ఆశ్చర్యపోయారు. ఏం జరిగిందని అడిగి తెలుసుకున్నారు.. 'అయ్యా... కుండపోతగా కురిసిన వర్షానికి తన ఇంట్లో వరదనీరు చొచ్చుకువచ్చిది.. సామానులన్నీ తడిసిపోయాయి. కొన్ని వస్తువులు వరదల్లో కొట్టుకుపోయాయి. రాత్రంత జాగరణ చేశాం. తినడానికి తిండి, తాగడానికి మంచి నీళ్ల లేక విలవిలాడిపోయాం.' అంటూ ఆ మహిళ కన్నీటితో బాధనంతా చెప్పుకొచ్చింది. 'ఏడ్వకమ్మా.. నీకు తప్పక సాయం అందుతుంది. ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తా..' అని సీఎం హామీ ఇచ్చారు. ఆ తర్వాత పక్కనే ఉన్న డబ్బాల లత అనే మరో మహిళ ఇంట్లోకి వెళ్లి చూడగా ఆ ఇంట్లో ఇంకా వరద నీరు నిలిచి ఉండడంతో చలించిపోయారు. సీఎంను చూడగానే ఆ మహిళ బోరున విలపించింది. వరదలకు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలామంటూ గోడు వెళ్లబోసుకున్నది. వరదనీరు ఇంటిలోకి చొచ్చుకురావడంతో తన రేకుల ఇళ్లు కూలిపోయే ట్టు ఉన్నదని ఇంటి స్వరూపాన్ని చూపించింది. ఆమె ఆవేదనను విన్న సీఎం.. బాధపడకమ్మా.. తప్పక ఆదుకుం టాం.. ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాకుండా ప్రభుత్వ సాయం అందుతుందని భరోసా ఇచ్చారు. కాగా, అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇంత వరద బీభత్సం జరిగినట్టు స్థానికులు సీఎంకు ఫిర్యాదు చేశారు. గోపాల్‌పూర్ చెరువు టన్నెల్ గేట్లను ఎత్తివేయడంలో ఐబీ అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల చెరువు పొంగి వరదనీరు (మిగతా 7వ పేజీలో)



సమ్మయ్య నగర్‌లో వృద్ధురాలుతో మాట్లాడుతున్న సీఎం

## జెట్ స్పీడ్‌తో సాగిన పర్యటన

### మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నగరంలో గడిపిన సీఎం

వరంగల్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన గంట ఆలస్యంగా మొదలైంది. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 1.15 గంటలకు ఏరియల్ సర్వే నిర్వహించాల్సి ఉండగా, మధ్యాహ్నం 2.20గంటలకు హెలీకాప్టర్‌లో చేరుకున్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి 20 నిమిషాలు హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు వరంగల్ నగరాన్ని, పరిసర ప్రాంతాలను హెలికాప్టర్ నుంచే పరిశీలించారు. మధ్యాహ్నం 3 గంటలకు హనుమకొండ ఆర్ట్స్ కాలేజీకి చేరుకున్న సీఎంకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా హనుమకొండ సమ్మయ్య నగర్‌లో వరద ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించారు. మధ్యాహ్నం 3.35 గంటలకు కాపువాడలో పర్యటించి వరద ముంపు బాధితులను పరామర్శించి వారి నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. పక్కనే ఉన్న పోతననగర్ ప్రాంతాన్ని, పోతననగర్ నాలాలను పరిశీలించారు. ముంపుకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం 4.18 గంటలకు హనుమకొండ కలెక్టరేట్‌కు చేరుకున్నారు.

అక్కడి నుంచి కలెక్టరేట్ లోపలికి వెళ్లిన సీఎం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి, మాజీ ఉప ప్రధాని సర్దార్‌వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. సాయంత్రం 4.25గంటల నుంచి 5.15గంటల వరకు ఏడు జిల్లాల కలెక్టర్లతో వరద నష్టాలపై సమీక్షించారు. అధికారుల నిర్లక్ష్యంపై సున్నితంగా హెచ్చరిస్తూనే.. ప్రజలకు అందుబాటులో ఉండేలా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. వరద బాధితులకు భరోసా ఇస్తూ ఆర్థికంగా అదుకుంటామని హామీ ఇచ్చారు. సాయంత్రం 5.32గంటలకు ఆర్ట్స్ కాలేజీ నుంచి హెలికాప్టర్ ద్వారా తిరుగు ప్రయాణం అయ్యారు.

## చిన్న కాళేశ్వరం భూసేకరణపై నివేదిక సిద్ధం చేయాలి

### - భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ



రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో భాగంగా దానికి సంబంధించిన భూసేకరణపై నివేదిక సిద్ధం చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో వారితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనుల్లో భాగంగా కెనాల్స్ నిర్మాణానికి మొత్తం ఎంతమంది రైతుల భూములు ప్రభావితం అవుతున్నాయని అన్నారు. ఎన్ని ఎకరాల భూమి అవసరం అవుతుందనే అంశాలపై ఖచ్చితమైన నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. గత వారం నిర్వహించిన సమీక్షలో ఇచ్చిన సూచనల మేరకు ఈ వారం నాటికి ఎంజాయ్‌మెంట్ సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సర్వే వివరాల్లో ప్రభావిత గ్రామాలు సర్వే నెంబర్లు, రైతుల వారీగా భూమి వివరాలు, పంటల సాగుపై నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు. రైతులకు న్యాయ పరమైన పరిహారం అందించే ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, ఎవరికీ అన్యాయం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కెనాల్ నిర్మాణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా సాగేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్, ఏటీసీ రమేష్, ఇరిగేషన్ ఇంజనీర్లు, మహదేవపూర్, కాటారం, మల్హర్, మహాముత్తారం మండలాల తహసీల్దార్లు, మెగా కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంట్రోల్ రూంను ప్రారంభించిన ములుగు కలెక్టర్ - 6లో

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### - ములుగు కలెక్టర్ దివాకర

గోవిందరావుపేట, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసే ధాన్యం కొనుగోలు కంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ టీఎస్.దివాకర అన్నారు. మండలంలోని బుస్సాపూర్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో, చల్వాయిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన శుక్రవారం అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్‌జీ, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం రైతులు ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించారు. తేమ శాతాన్ని వ్యవసాయ అధికారులు పరీక్షించిన తరువాతనే మిల్లులకు తరలించాలని, ఈవిషయంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకోవడంతోపాటు కొనుగోలు కేంద్రాన్ని రద్దు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సయ్యద్ షాఫైసల్ హుస్సేన్, డీఆర్‌డీవో శ్రీనివాసరావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి, డీసీవో సర్దార్‌సింగ్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర








ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అక్షరాన్ని ఆయుధంగా మలుస్తూ నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ నిజాన్ని నిగ్గు తేలుస్తూ 23వ వసంతంలోకి అడుగిడుతున్న ఆంధ్రజ్యోతికి వార్షికోత్సవ శుభాకాంక్షలు...

రేగొండ, కొత్తపల్లిగోరి మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు

కార్తీక పౌర్ణమి పర్వదిన శుభాకాంక్షలు...

రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల గ్రామ పంచాయితీ కార్యదర్శులు


పలిమెల సెక్షన్ అధికారి సరెండర్ - 6లో




## తడిసిన ధాన్యానికి నష్టపరిహారం ఇప్పిస్తాం

### రైతులకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ల భరోసా



కొడకండ్లలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్లు

కొడకండ్ల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఇటీవల వర్షాల కారణంగా పంట ముంపునకు గురైన ప్రాంతాలను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ డైరెక్టర్ల బృందం శుక్రవారం పర్యటించింది. డైరెక్టర్లు వలబోజు రమేష్, నారెడ్డి వెంకట్ రెడ్డి, దేశగాని నాగరాజు, బానోతు యాకుబ్ తదితరులు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చూస్తామని, ధాన్యం పట్టే యంత్రాలను అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. పంట నష్టాన్ని అంచనా వేసి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిహారం మంజూరు చేయిస్తామని డైరెక్టర్లు తెలిపారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేల పరిహారం ఇప్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## ఆస్పత్రిని పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్



ఆస్పత్రిలో వివరాలు తెలుసుకుంటున్న డిప్యూటీ కలెక్టర్ తేజస్విని

బచ్చన్నపేట, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిని శుక్రవారం డిప్యూటీ కలెక్టర్ తేజస్విని, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీదేవితో కలిసి పరిశీలించారు. వైద్యాధికారులు శ్రీనివాస్, సృజనలతో మాట్లాడారు. రోజు ఓపీ, డెలివరీలతోపాటు ఇతర ఆరోగ్య సమస్యలతో వచ్చే వారి వివరాలు, ఆరోగ్య మహిళకు సంబంధించి నమోదైన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వార్డులు, ల్యాబ్, ఫార్మసీ గదులను పరిశీలించారు. ప్రభుత్వాస్పత్రులకు వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలన్నారు.

## సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించాలి



రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో వెంకన్న

చిలుపూర్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) : సాదాబైనామా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. సమస్యల విషయమై కలెక్టర్, సీఎం గ్రీవెన్స్‌లో ఇచ్చిన దరఖాస్తులను ఎంతమేరకు పరిష్కారమయ్యాయన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ప్రారంభించిన ఐకేపీ, కొనుగోలు కేంద్రాల్లో క్ర యవిక్రయాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎమ్మార్‌ఐలు లోకేశ్, అర్జున్ పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

టేకుమట్ల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని భూపాలపల్లి జిల్లా కలెక్టరు రాహుల్ శర్మ అన్నారు. తుఫాన్ ప్రభావంతో కుందనపల్లి గ్రామంలో నీటమునిగిన పంటలను శుక్రవారం కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గుమ్మడవెల్లి-రామకిష్టాపూర్ (వి) గ్రామాల మధ్య నిర్మించిన చెక్‌డ్యాం మూలంగానే చలివాగు ఉప్పొంగించిన ప్రతిసారి కుందనపల్లి గ్రామ శివారులోని పంటలు నీట మునగడంతో పాటు పలు కాలనీలోకి నీరు భారీగా చేరుతుందని గ్రామస్థులు కలెక్టరుకు తెలిపారు. చెకు డ్యాం నిర్మాణం దానితో జరుగుతున్న నష్టాన్ని గుర్తించి సమస్య పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కుందనపల్లి శివారులో నీట మునిగిన పంటలను ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్య పడకూడదన్నారు. అనంతరం టేకుమట్ల మండల కేంద్ర శివారులోని చలివాగు ఉధృతిని ఆయన పరిశీలించారు. పంట నష్టంపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి వాస్తవిక నివేదికను అందించాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, వ్యవసాయశాఖ అధికారులు, కుందనపల్లి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంట్రోల్‌రూంను ప్రారంభించిన కలెక్టర్



కంట్రోల్‌రూంను ప్రారంభిస్తున్న ములుగు కలెక్టర్ దివాకర

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): వానాకాలం 2025-26 సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు కలెక్టరేట్ ఆవరణలోని డీసీఎస్‌వో కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కంట్రోల్‌రూంను కలెక్టర్ టీఎస్.దివాకర ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలను విక్రయించే సమయంలో రైతులు ఏమైనా ఇబ్బందులకు గురైతే టోల్‌ఫ్రీ నంబర్ 9347416178ను సంప్రదించాలన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లాలో మొత్తం 185 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందులో మహిళా సంఘాలకు 60, ప్రాథమిక సంఘాలకు 99, రైతు ఉత్పాదక సంస్థలకు 8, గిరిజన సహకారసంస్థకు 18 కేటాయించడం జరిగిందని అన్నారు.

ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు టార్పాలిన్ కవర్లు 3700, తూర్పార యంత్రాలు 185, గ్రైన్‌కాలిపర్ 182, పొట్టు తొలిచే యంత్రాలు 182, తేమ పరీక్ష యంత్రాలు 185, తూకం వేసే యంత్రాలు 185, తేమను తీసే యంత్రాలు 4, ఖాళీ బస్తాలు 37,08,270 అవసరం ఉండగా ఇప్పటివరకు టార్పాలిన్ కవర్లు 1318, తూర్పార యంత్రాలు 56, గ్రైన్‌కాలిపర్ 25, పొట్టు తొలిచే యంత్రాలు 25, తేమ చూసే యంత్రాలు 81, తూకం వేసే యంత్రాలు 87, తేమను తీసే యంత్రాలు 4, 30వేల ఖాళీ బస్తాలను కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్‌జీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

ములుగు టౌన్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలను వెంటనే చెల్లించాలని రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సభ్యులు నిరసన చేపట్టారు. అనంతరం డీఈవో ఎ. సిద్ధార్థ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేదంటే ఈ నెల 12న ఛలో హైదరాబాద్ కార్యాలయ ముట్టడి నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ముత్యాల రాజు, బోడ రమేష్, శ్యాం సుందర్, వినోద్, శ్రీనివాస్, శ్యామల, రమ, గున్నాల రాజ కుమారి, ప్రమీల, రాధ, కమల, శోభ, పద్మ, భవాని, భారతి, సమ్మక్క, సరోజన, పద్మావతి, అమృత, రాములు, సంతోష్, జయలక్ష్మి, తదితర నాయకులు పాల్గొన్నారు.



ఇంటి నిర్మాణ పనుల ప్రగతిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

## ఇందిరమ్మ ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు

● జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

కాటారం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి):ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసి త్వరితగతి న పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. మండలంలోని ధన్వాడ, శంకరంపల్లి, రేగులగూడెం గ్రామపంచాయతీల్లో అదనపు కలెక్టర్ శుక్రవారం పర్యటించి ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు, బిల్లుల చెల్లింపుల వివరా లు లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ వారి సందేహాలను నివృత్తి చేస్తూ త్వరగా ఇళ్ల నిర్మాణం చేసుకునేలా మండల, గ్రామస్థాయి అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీవో వీరస్వామి, పంచాయతీ కార్యదర్శులు ఉమాదేవి, శ్రీనివాస్, కృష్ణవేణి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## అసంక్రమిత వ్యాధులపై అవగాహన అవసరం

చిట్యాల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) : అసంక్రమిత వ్యాధులపై వైద్య సిబ్బంది అవగాహన పెంచుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఎన్‌సీడీ ఇన్‌చార్జి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సందీప్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఒడితల పీహెచ్‌సీని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పక్షవాతం, గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి తదితర అసంక్రమిత వ్యాధపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ అంటు వ్యాధులు, అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, ఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలిమెల సెక్షన్ అధికారి హఠాన్మరణం



జలీంషా(ఫైల్)

మహదేవపూర్ రూరల్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల పరిధిలోని పలిమెల సెక్షన్ అధికారి మిశ్రం జలీంషా(56) హఠాన్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం తోటి సిబ్బందితో కలిసి మహదేవపూర్‌లో ఓ ఫంక్షన్‌కు వెళ్ళి రాత్రి ఎనిమిది గంటలకు పంకెనలోని ఫారెస్ట్ క్యాంప్ కార్యలయానికి వచ్చినట్లు తెలిపారు. అదే రోజు రాత్రి 11గంటలకు తన గదిలోకి వెళ్ళి పడుకున్న జలీంషా ఉదయం బయటకు రాకపోవడంతో సిబ్బంది అతడి గది తలుపులను విగ్గొట్టిలోపలికి వెళ్ళినట్లు తెలిపారు. అప్పటికే గదిలో మృతి చెందిఉన్నట్లు గమనించిన సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఈమేరకు మృతుడి భార్య రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతికి గల కారణాలు తెలిసే అవకాశం ఉంది. కాగా గురువారం పోడు భూమికి సంబంధించి సదరు అధికారిపై ఒత్తిడి వచ్చినట్లు ఆ శాఖలో పలువురు చర్చించుకుంటున్నట్లు సమాచారం.

## చెరువులో పడి సెంట్రింగ్ కార్మికుడి మృతి

● బహిర్భూమికి చెరువుకు వెళ్లగా ప్రమాదం

● జనగామ జిల్లా కళ్లెంలో ఘటన



రవీందర్(ఫైల్)

లింగాలఘణపురం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): బహిర్భూమి కోసం వెళ్లి చెరువులో పడి సెంట్రింగ్ కార్మికుడు మృతిచెందిన ఘటన శుక్రవారం జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం కళ్లెంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన తాటిపాముల రవీందర్ (38) కు టుంబ పోషణ నిమిత్తం హైద్రాబాద్‌లో సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కార్తీకమాసం సందర్భంగా కేదారీశ్వరి నోముల కోసం కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామానికి చేరుకున్నారు. గురువారం బహిర్భూమి కోసం చెరువు వద్దకు వెళ్లిన రవీందర్ ప్రమాదవశాత్తు చెరువునీటిలో పడిపోయాడు. విషయం తెలియని కుటుంబ సభ్యులు రవీందర్ ఆచూకీ కోసం వెతుకుతుండగా శుక్రవారం చెరువునీటిలో శవమై తేలాడు. మృతుడికి భార్య మాధవి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై బండి శ్రవణ్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరు..



నాగేశ్వర శర్మ (ఫైల్)

మహదేవపూర్ (ఆంధ్రజ్యోతి): మండలంలోని సూరారం గ్రామశివారు ప్రాంతంలోని రైతువేదిక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. అంబట్‌పల్లి గ్రామానికి చెందిన గొడవర్తి నాగేశ్వర శర్మ(32) పురోహిత్యం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సూరారంలో ఓ వివాహం జరిపించిన ఆయన తిరిగి అంబట్‌పల్లి వెళ్ళే క్రమంలో సూరారం రైతువేదిక వద్ద అడవి పంది అడ్డురావడంతో ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. ఈఘటనలో అతనితో పాటు అంబట్‌పల్లికి చెందిన మరో వ్యక్తికి తీవ్రగాయాలు కావడంతో అతడిని మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా ప్రమాదం జరిగిన ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు విరివిగా పెరగడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటనా స్థలాన్ని మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ పరిశీలించారు.

### ట్రాక్టర్ ఢీకొని మహిళ..



సుమలత (ఫైల్)

ములుగు రూరల్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): ములుగు మండలం కన్నాయిగూడెం గ్రామ సమీపంలో ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కన్నాయిగూడెం గ్రామానికి చెందిన పావురాల భిక్షపతి ఆయన భార్య సుమలతతో బైక్‌పై ములుగు వెళుతున్న క్రమంలో ఎదురుగా సిమెంట్ లోడుతో వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో సుమలత అక్కడికక్కడే మృతి చెందగా, భిక్షపతికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అతడిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు బంధువు పావురాల మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# కుల వివక్షను రూపుమాపడం అందరి బాధ్యత

### భూపాలపల్లి డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి పట్టణంలోని బెడ్డలోనిపల్లి గ్రామంలో శుక్రవారం మండల తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులకు డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి హాజరై అవగాహన కల్పించారు. కుల వివక్ష చూపడాన్ని నిర్మూలించడం అందరి బాధ్యత అని అన్నారు. అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను పారద్రోలి సమసమాజ స్థాపనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామస్వామి, జీపీవో బండి శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి →



## మేడిగడ్డ బ్యారేజీకి కొనసాగుతున్న వరద

మహదేవపూర్ రూరల్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతోంది. శుక్రవారం బ్యారేజీలోకి వచ్చే ఇన్‌ఫ్లో 4.17లక్షలుగా ఉండగా 85 గేట్లన్ని ఎత్తి అంతే నీటిని దిగువకు పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బ్యారేజీ వద్ద 5.40మీటర్ల ఎత్తులో గోదావరి నది ప్రవహిస్తోంది.

## కాళేశ్వరంలో కార్తీకమాస పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మహదేవపూర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి) : మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో కార్తీక శుక్రవారం పెద్దఎత్తున భక్తులు పూజలు చేశారు. ముందుగా ఉసిరకలను నదిలో వేసి పూజలు చేశారు. గోదావరి మాతకు చీర సారె, కుంకుమ, పసుపు సమర్పించి దీపాలు వెలిగించి నీటిలో వదిలారు. ఆలయంలోని ఉసిరిక చెట్టు వద్ద లక్ష వత్తుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు మహిళలకు పాలు పంపిణీ చేశారు.

## ఘనంగా గోపాష్టమి వేడుకలు

కాటారం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి):మండలకేంద్రంలోని శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం గోపాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోపాష్టమి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ కాటారం ప్రఖండ అధ్యక్షుడు కొట్టె శంకరయ్య ఆధ్వర్యంలో గోవుకు ఆలయ పూజారి అన్వేష్‌చారి అలంకరణ చేసి పూలదండలు, నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నేతలు కామిడి శ్రీనివా స్‌రెడ్డి, అనంతుల రమేష్‌బాబు, కొట్టె బాపు, జంగ సమ్మయ్య పాల్గొన్నారు.

## టేకు దిమ్మెల పట్టివేత



స్వాధీనం చేసుకున్న టేకు దిమ్మెలతో అటవీశాఖ అధికారులు

వెంకటాపురం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆలుబాక సెక్షన్ కొత్తగుంపు బీట్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 17 టేకు దిమ్మెలను అటవీశాఖ అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా అటవీశాఖ అధికారి వంశీకృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామని, ఈదాడుల్లో సుమారు రూ.4లక్షల విలువ చేసే 17 టేకు దిమ్మెలను గుర్తించి స్వాధీనం చేసుకుని అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు పేర్కొన్నారు. ఈదాడుల్లో అటవీశాఖ సిబ్బంది ప్రణవి, కవిత, చంద్రశేఖర్, బేస్‌క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాత.. గుండెకోత

### అకాల వర్షాలతో మొలకెత్తుతున్న పత్తికాయలు



మొలకెత్తిన పత్తిని చూపిస్తున్న రైతు వెంకటస్వామి

కాటారం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): కాటారం డివిజన్‌లోని పలు గ్రామాల పరిధిలో పత్తి చేలల్లో కాయలు రాలిపోయి వర్షాలకు తిరిగి మొలకెత్తుతుండడంతో రైతులు లబోదిబోమంటున్నారు. శుక్రవారం వర్షం తగ్గుముఖం పట్టి ఎండ రావడంతో గోపాల్‌పూర్, రేగులగూడెం, గుమ్మళ్లపల్లి, ధన్వాడ, శంకరంపల్లి గ్రామాల రైతులు పత్తి చేల వైపు వెళ్లగా కాయలు రాలి మొలకలు రావడంతో కన్నీరు మున్నీరయ్యారు. పాలారపు వెంకటస్వామి అనే రైతు తన మూడెకరాల పత్తి చేనులో భారీగా కాయలు రాలి ఇలా మొలకలు వచ్చాయని 'ఆంధ్రజ్యోతి' తో గోడు వెల్లబోసుకున్నాడు. గత వారం రోజులుగా అడపాదడపా, రెండు రోజుల క్రితం భారీ వర్షం కురియడంతో పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. గాలితో కూడిన వానలతో చెట్ల పై ఉన్న కొంత మేర పగిలిన పత్తికాయలు పెద్ద సంఖ్యలో రాలిపోయాయి.





**WANTED**

★ Lab-Technicians (Exp), Computer Operators (Exp), Dialasis Technicians (Exp) Contact : Guardian Hospital Mulugu 'X' Road Warangal. 2-3pm

AJW-579

**WANTED**

★ Wanted Ward Boy 9 am to 9pm and Op Girl 11 am to 8 pm for Balaji Hospital, Opp Ram Laxman Theater SVN Road, Warangal. Cell.No : 9849070601, 9700334443, 8522807243

AJW-Mru

**WANTED**

★ హనుమకొండ స్వచ్ఛంద సంస్థ నందు డిగ్రీ చదివి వార్డెన్‌గా పనిచేయుటకు మహిళల కావలెను. ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇవ్వబడును. సంప్రదించు: 7981833133, 8074465703

AJW-438

**WANTED**

★ హనుమకొండ స్వచ్ఛంద సంస్థ నందు Watchmen పనిచేయుటకు భార్య భర్తలు కావలెను. ఉచిత వసతి మరియు భోజనం. జీతం: 15,000 ఇవ్వబడును. సంప్రదించు:7981833133, 8074465703

AJW-438

**HOUSE FOR SALE**

★ ఉర్సు గుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన భట్టుపల్లి SR Prime School ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Independent Houses అమ్మకానికి కలవు. సంప్రదించు: 7660008666 / 8309035091

AJW-27989

**FLATS FOR SALE**

★ Kuda కాలనీ 100 ఫీట్ల రోడ్ SPR School దగ్గర Stilt Puls 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంట్ గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Luxury Flats అమ్మబడును. సంప్రదించు: 7660008666 / 8309035091

AJW-27987

**PLOT FOR SALE**

★ Main Road Facing Plots for Commercial or Residential use on new National Highway for Sale. Plot area from 500Sqy to 8000Sqy, North-West Facing. Price Rs.12,000/sq yard. Please Contact: +91 6281317945

AJH-3220

**కళ్యాణ వేదిక**

★ ఆర్యవైశ్య & ALL అమ్మాయిలు No dowry & కమీషన్ మీ ఇష్టం వచ్చిన అబ్బాయిని చూసి పెళ్లి చేసుకోండి. మా 4 గ్రూపులో 1000+ ప్రొఫైల్స్ / మీ ప్రొఫైల్ పెట్టబడును. రి.ఫీ.999/- RK మ్యారేజ్ కన్సల్టెన్సీ. Send వాట్సాప్: 8332000801

AJH-003484

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

**3+2 స్కీం కలదు**

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

**ప్రకటనల కొరకు సంప్రదించండి**

హన్మకొండ
9985400013
8978510273
9985411677

వరంగల్
9949638376
9985408173

జనగామ
9866431354

మహబూబాబాద్
9985418040

తొర్రూర్
9985418040

నర్సంపేట
9949638376

భూపాలపల్లి
9985401232

పరకాల
9985401232

# ముంపు ప్రాంతాల్లో సీఎం పర్యటన

వరంగల్ టౌన్/మామునూరు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వరంగల్ 11వ డివిజన్‌లో రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి పలు కాలనీలు జలమయమయ్యాయి. కాలనీలలోని ఇళ్లలోకి వరద నీరు భారీగా రావడంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. భారీ స్థాయిలో ఆస్తి నష్టం జరిగింది. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం నగరంలో పర్యటించారు. 11వ డివిజన్ కాపువాడలో ముంపు బాధితులను పరామర్శించి వారి నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు.



హనుమకొండలోని సమ్మయ్యనగర్ నుంచి నయీంనగర్‌కు వెళ్లే నాలాను పరిశీలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

### పోతననగర్‌లో..

మట్టెవాడ: వరద ముంపునకు గురైన పోతననగర్ ప్రాంతాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. అయితే కేవలం 4 నిమిషాలల్లో సీఎం పర్యటన ముగియడంతో ప్రజలు తీవ్రనిరాశ చెందారు. సీఎం వెంట ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో పాటు వరంగల్, హనుమకొండ కలెక్టర్లు సత్యశారద, స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్, మునిసిపల్ కమిషనర్ చహత్ బాజ్‌పాయ్, మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, మేయర్ గుండు సుధారాణి, జిల్లా అధికార యంత్రాంగం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మీసురేందర్ పాల్గొన్నారు.

### కార్పొరేటర్ వినతి..

వరంగల్ పోతననగర్ నాలాను విస్తరించాలని 11వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్ సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవించారు. వరంగల్ పోతననగర్ భద్రకాళి చెరువు మత్తడిని అభివృద్ధి చేయాలని, భద్రకాళి నాళాలను విస్తరించి ఎల్‌బీ కళాశాల వద్ద కల్వర్టు ఎత్తు పెంచాలని, భద్రకాళి ఆలయానికి వెళ్లే దారిలో రంగంపేట వద్ద వంతెనను విస్తరించి ఎత్తు పెంచాలని, వరద ముంపునకు శాశ్వత పరిష్కారం చూపాలని వినతి పత్రంలో కోరారు. బొందివాగు నాళా వరదనీటిని భద్రకాళి చెరువులోకి మళ్లించాలని కోరారు.



వరంగల్ పోతననగర్‌లో వరద ముంపును సీఎం రేవంత్ రెడ్డికి వివరిస్తున్న కలెక్టర్ సత్యశారద

### సమ్మయ్యనగర్‌లో వినతిపత్రాల స్వీకరణ

హనుమకొండ టౌన్(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం హనుమకొండలోని సమ్మయ్యనగర్‌తోపాటు పలు కాలనీలను సందర్శించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు అధికారులతో కలిసి సీఎం పర్యటించారు. బాధితులను కలిసి మాట్లాడారు. భారీ వర్షాలతో చెరువులు తెగిపోయి రోడ్లు, కాలువలు, ఆస్తి నష్టం జరిగిందని పలువురు కాలనీల వాసులు సీఎం రేవంత్‌రెడ్డికి దృష్టికి తీసుకొచ్చారు. సమ్మయ్య నగర్ కాలనీకి చెందిన సలేంద్ర రమాదేవి, డబ్బాల లత నివాసాలకు సీఎం చేరుకొని వరద నష్టంపై వారితో మాట్లాడారు. వారి నుంచి వినతి పత్రాలను సీఎం రేవంత్‌రెడ్డి స్వీకరించి నష్టపోయిన బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాలనీలలో ఉన్న ముంపునకు గురైన బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని కలెక్టర్‌ను ఆదేశించారు. సమ్మయ్యనగర్ నాలాను పరిశీలించి వరద ప్రభావాన్ని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్, మున్సిపాల్ కమిషనర్ చాహత్‌బాజ్‌పాయ్ అడిగి తెలుసుకున్నారు. ఏటా వర్షాకాలంలో తాము వరద ముంపునకు గురవుతున్నామని, తమను ఆదుకోవాలని బాధితులు సీఎంను వేడుకున్నారు.



సమ్మయ్యనగర్‌లో చిన్నారులతో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

### మున్సిపల్ సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తా..

వరద ముంపు ప్రాంతాలను సమ్మయ్య నగర్ నాలాను పరిశీలించి వెళ్తున్న సీఎం రేవంత్‌రెడ్డిని జీడబ్ల్యూఎంసీ కార్మికులు సీఎం ను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వేడుకున్నారు. అక్కడే ఉన్న కలెక్టర్‌కు, మున్సిపల్ కమిషనర్‌ను పలిచి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు, సీఎం ప్రత్యేక సలహాదారుడు వేం నరేందుగర మేయర్ గుండు సుధారాణి, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంజనీర్స్ కాలనీలో సీఎం పర్యటన

వడ్డెపల్లి(ఆంధ్రజ్యోతి): వరద తాకిడికి గురైన హనుమకొండ 57వ డివిజన్ సమ్మయ్యనగర్‌లోని ఇంజనీర్స్ కాలనీ రోడ్డు నంబర్-2 ను సీఎం రేవంత్‌రెడ్డి... రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిలతో కలిసి సందర్శించారు. ఇంజనీర్స్ కాలనీలో వరద బీభత్సానికి గురైన బాధితులను కలిసి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వరద బాధితులు లత, అరుణ, అనిత, వాంకుడోత్ వీరన్న తదితరులు సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. తుఫాన్‌వల్ల తాము సర్వం కోల్పోయామని పేర్కొన్నారు. తాము నివాసం ఉంటున్న స్థలానికి ఇంటి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ పథకం కింద గృహాలు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని వేడుకున్నారు. సమ్మయ్యనగర్‌లోని నాలాలను పరిశీలించారు. కాగా, సమ్మయ్యనగర్‌లోని ఇంజనీర్స్ కాలనీలో సీఎం పర్యటన 28 నిమిషాలపాటే కొనసాగింది.

## ఓదార్చుతూ.. భరోసానిస్తూ...

(5వ పేజీ తరువాయి)

తమ ఇళ్లలోకి చొచ్చుకువచ్చిందని ఫిర్యాదు చేశారు. ఆతర్వాత సీఎం అక్కడి నుంచి కాపువాడకు చేరుకున్నారు. ఇక్కడ కొద్ది సేపే ఉన్నారు. వరదలకు దెబ్బతిన్న రోడ్లు, ధ్వంసమైన ఇళ్లను పరిశీలించారు. సీఎం రాగానే బాధితులంతా ఒక్కసారిగా ముందుకు చొచ్చుకువచ్చి తమ గోడు వినిపించే ప్రయత్నం చేశారు. ఇక్కడ కూడా రేవంత్ రెడ్డి ఒకరిద్దరితో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. ఒక మహిళ వరదల వల్ల జరిగిన నష్టాన్ని వివరించగా బాధపడకమ్మా.. సాయం తప్పక అందుతుందని వారించారు. అ తర్వాత సీఎం అక్కడి నుంచి పోతననగర్‌కు చేరుకున్నారు. సబ్‌స్టేషన్ పక్కన ఉన్న ఇరుకు వీధిలోకి వెళ్లి బాధితులను కలుసుకున్నారు. అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ఆ ప్రాంతంలో వరద ముంపునకు గల కారణాలను తెలుసుకునేందుకు మ్యాప్‌లను పరిశీలించారు. రంగంపేటకు కూడా సీఎం వెళ్లాల్సి ఉన్నప్పటికీ ఆ వెంటనే సీఎం హనుమకొండ కలెక్టరేట్‌కు వచ్చేశారు.

### తూర్పు వైపు వెళ్లలేదు...

సీఎం పర్యటన అంతా ఎమ్మెల్యే నాయిని రాజేందరెడ్డి ప్రాతినిథ్యం వహించే వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ప్రాంతాల్లోనే సాగింది. మంత్రి కొండా సురేఖ నియోజకవర్గమైన వరంగల్ తూర్పులో కూడా వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది. నిజానికి పశ్చిమలో కన్నా తూర్పులోనే వర్షం అధికంతా పడడటమే కాకుండా అనేక ప్రాంతాలు నీట మునిగాయి. నష్టం కూడా ఎక్కువగానే జరిగింది. అయినా కూడా సీఎం తూర్పు ప్రాంతాల్లో పర్యటించకపోవడం గమనార్హం. మొత్తం మీద సీఎం నగరంలో రెండు గంటల పాటు గడిపారు.



హనుమకొండ కలెక్టరేట్‌లో ఇందిరాగాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు



వరంగల్ పోతననగర్‌లో వినతి పత్రం తీసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి



హనుమకొండలోని సమ్మయ్యనగర్‌లో నాలాను పరిశీలిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



హనుమకొండ కలెక్టరేట్‌లో రివ్యూలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పాల్గొన్న మంత్రులు



హనుమకొండ కాపువాడలో సీఎంకు వరద గురించి వివరిస్తున్న ప్రజలు



సమ్మయ్యనగర్‌లో సీఎంకు సమస్యలను వివరిస్తున్న కలెక్టర్

## గల్లంతైన శ్రావ్య మృతదేహం లభ్యం

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే
- అన్నివిధాలా ఆదుకుంటామని హామీ

జఫర్‌గడ్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): వాగులో గల్లంతైన బక్క శ్రావ్య శుక్రవారం శవమై కనిపించింది. బుధవారంరాత్రి జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం కోనాయిచలం శివారు బోళ్లమత్తడి వద్ద వాగులో ప్రేమజంట కొట్టుకుపోగా శ్రావ్య గల్లంతు కాగా, యువకుడు బరిగెల శివకుమార్ ప్రాణాలతో బయటపడిన విషయం విదితమే. ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం శుక్రవారం వాగులో గాలిస్తుండగా ఘటన జరిగిన సమీపంలోనే శవమై కనిపించింది. విగతజీవిగా పడి ఉన్న కుమార్తె మృతదేహం చూడగానే తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తమ కూతురు మరణానికి కారకుడైన శివకుమార్‌ను కఠినంగా శిక్షించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఆస్పత్రికి తరలించి, శావ్య తల్లి పూర్ణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామారావు తెలిపారు.



వాగులో లభ్యమైన శ్రావ్య మృతదేహం

### శ్రావ్య కుటుంబాన్ని ఆదుకుంటాం : ఎమ్మెల్యే

బక్క శ్రావ్య కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాధితులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం ఆయన అధికారులు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో బోళ్లమత్తడి ప్రదేశాన్ని పరిశీలించారు. శ్రావ్య తల్లిదండ్రులు ఆలీసాబ్-పూర్ణ, వారి కుటుంబీకులను పరామర్శించారు. కడియం మాట్లాడుతూ యువతి మృతిపై సమగ్ర విచారణ జరపాలని పోలీసులను ఆదేశించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ద్వారా బాధితులకు అందించే రూ.5 లక్షల ఆర్థిక సాయం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాని తహసీల్దార్‌కు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్‌రెడ్డి, ఎంపీడీవో సుమన్, ఇరిగేషన్ ఈఈ సీతారాం నాయక్, పీఆర్ ఏఈ రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల అయిలయ్య, సొసైటీ చైర్మన్ టి.కరుణాకర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, ఆర్.సుదర్శన్ పాల్గొన్నారు.

### రూ.50 లక్షల పరిహారం చెల్లించాలి : బీజేపీ

శ్రావ్య కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షలు పరిహారం చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేశ్ గౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందని ఆరోపించారు.



శ్రావ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

## పెళ్లి బృందం జీపును ఢీకొట్టిన లారీ

- ముగ్గురి మృతి, పలువురికి గాయాలు
- వధువు తల్లిదండ్రులకు సైతం గాయాలు
- భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామ శివారులో ఘటన
- బాధితులు మహబూబాబాద్ జిల్లావాసులు
- క్షతగాత్రులకు ఎంజీఎంలో చికిత్స
- పరామర్శించిన సీపీ సన్‌ప్రీత్ సింగ్




ఎంజీఎం ఆస్పత్రి మార్చురీలో స్వప్న, కళమ్మ, శ్రీనాథ్‌ల మృతదేహాలు



ఎంజీఎం మార్చురీ వద్ద రోదిస్తున్న మృతుల బంధువులు

భీమదేవరపల్లి(ఎల్కతుర్తి), అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): పెళ్లింట విషాదం నెలకొంది. వరుడి ఇంట్లో రిసెప్షన్ ముగించుకొని వధూవరులతో వస్తున్న వాహనాన్ని లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వధువు బంధువులు ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి శివారులో గురువారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి.

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సూదనపల్లి గ్రామానికి చెందిన కాచిపడగల కులస్థులు ముదిరాజుల కథలు చెబుతూ.. యాచిస్తూ జీవనం సాగిస్తుంటారు. ఇదే కాచిపడగల కులస్థుడైన ఉస్తం రాజు చిన్న కుమార్తె నాగలక్ష్మి వివాహం ఈనెల 29న(బుధవారం) కురవి వీరభద్రస్వామి దేవస్థానంలో సిద్దిపేట జిల్లా వెంకటాపూర్‌కు చెందిన వరుడు భాస్కర్‌తో జరిగింది. మరుసటి రోజు 30న పెళ్లి కుమారుడి ఇంటికి వధువు కుటుంబ సభ్యులు, బంధువులు రిసెప్షన్ కోసం వ్యాన్‌లో వెంకటాపూర్ గ్రామానికి వెళ్లారు. రాత్రి రిసెప్షన్ అనంతరం తిరిగి సూదనపల్లికి వధూవరులను తీసుకుని అర్ధరాత్రి బయలుదేరారు. మార్గమధ్యలోని భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి శివారులోని గోపాల్‌పూర్ క్రాస్ రోడ్డు వద్ద మూత్ర విసర్జన కోసం వాహనాన్ని రోడ్డుపక్కన నిలిపారు. ఈ క్రమంలో అతివేగంగా బోర్‌వెల్ లారీ పెళ్లి వ్యాన్‌ను బలంగా వెనుకనుంచి ఢీకొట్టింది. దీంతో వాహనంలో ఉన్న సూదనపల్లికి చెందిన వధువు బంధువులు రెడ్డబోయిన స్వప్న(16), శ్రీనాథ్(6), కళమ్మ(55) అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే అనసూయ, అక్షయ, మారుతి, రమాదేవి, దేవేందర్, నవలోక్, రిత్విక్, సరోజన, కార్తీక్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. మృతుల కుటుంబ సభ్యుడు రెడ్డబోయిన శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

### బాధితులకు ఎంజీఎంలో చికిత్స

వరంగల్ మెడికల్(ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు చనిపోగా, గాయపడిన వారిని ఎంజీఎం ఆస్పత్రికి తీసుకువచ్చారు. మొత్తం 20 మందిని ఎంజీఎంకు తీసుకురాగా, వారిలో 10 మందికి స్వల్ప గాయాలు, ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రస్తుతం ఎంజీఎంలో అనసూర్య(65), శివకుమార్(7), అక్షిత(8), సంజన అనే చిన్నారులతోపాటు మారుతి అనే వ్యక్తి చికిత్స పొందుతున్నారు. చిన్నారుల తలలకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ఇందులో మరో ఐదుగురు క్షతగాత్రులు ములుగురోడ్‌లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, క్షతగాత్రులను పోలీసు కమిషనర్ పరామర్శించారు. ఘటన వివరాలు తెలుసుకొన్నారు. ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఇదిలావుండగా, ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బంధువులు, మిత్రులు ఎంజీఎం క్యాజువాలిటీ గేటు చేరుకునే ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేపట్టారు. ప్రమాద బాధితులకు ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.



ఎంజీఎంలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

### సూదనపల్లిలో విషాదం..


కురవి(ఆంధ్రజ్యోతి): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఆగివున్న బొలేరోను లారీ ఢీకొన్న ఘటనలో మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సూదనపల్లికి చెందిన రెడ్డబోయిన స్వప్న (16), రెడ్డబోయిన శ్రీనాథ్(6)తో పాటు పెళ్లికి వచ్చిన వీరి సమీప బంధువు కొండపర్తి కళమ్మ(55) మృతి చెందడంతో బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇదే ఘటనలో బొలేరోలో ఉన్న ఉస్తం రాజుకు రెండు కాళ్లు, నడుం విరిగింది. గంగలక్ష్మికి కాళ్లు, నడుము, ఉస్తం అనసూర్య, శ్రీరాంలకు తలకు తీవ్ర గాయాలై కోమాలోకి వెళ్లారు. ఉస్తం భాగ్య, దేవేందర్‌లకు కాళ్లు విరిగాయి. పెళ్లి కూతురు తండ్రి ఉస్తం రాజుకు రెండు కాళ్లు విరగగా, తల్లి ఉస్తం అనసూర్యకు తలకు తీవ్రగాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లారు. మృతదేహాలు శుక్రవారం అర్ధరాత్రికి స్వగ్రామం చేరుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

## మత్తడితో కనువిందు చేస్తున్న పాకాల

ఖానాపురం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని పాకాల సరస్సు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి పోస్తూ కనువిందు చేస్తోంది. ఈ ఏడాది ఎన్నడూలేని విధంగా ఆగస్టు 15నుంచి పాకాల సరస్సు మత్తడి పోస్తూనే ఉంది. ఇంత సుదీర్ఘకాలం మత్తడి పోసిన దాఖలాలు గతంలోలేవు. కాగా, పాకాల మత్తడి పోస్తుండడంతో అశోక్‌నగర్ శివారులోని లోలెవల్ కాజ్‌వేపై నుంచి వరద ప్రవహిస్తుండడంతో అశోక్‌నగర్-కొత్తగూడ గ్రామాలకు రాకపోకలు మూడు రోజులుగా నిలిచిపోయాయి.



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ములుగు
శనివారం 1 నవంబరు 2025




## నేడు విద్యుత్ అంతరాయం

కన్నాయిగూడెం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏటూరు, కన్నాయిగూడెం సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలకు నేడు(శనివారం) విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ ఏఈ జె.స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఏటూరునా గారం నుంచి ఏటూరు వరకు ఉన్న 11 కేవీ లైనులో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని చెప్పారు. వినియోగదారులు, రైతులు గమనించి సహకరించాలని కోరారు.

# ఐక్యతను చాటేందుకే రన్ ఫర్ యునిటీ



జెండా ఊపి రన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

దేశ ప్రజల ఐక్యతను చాటేందుకే రన్‌ఫర్ యునిటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు తెలిపారు. ఈ మేరకు రెండు జిల్లా కేంద్రాలతో పాటు పలు మండలాల్లో సర్దార్ వల్లబాయ్‌పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యునిటీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. పార్టీలకతీతంగా .. కులమతాలకతీతంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జాతీయ జెండా ఊపి పలువురు ముఖ్య అతిథులు జెండా ఊపి కార్య క్రమాన్ని ప్రారంభించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్, 3కే రన్, 5కే రన్ చేపట్టారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



టూ కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ములుగు ఎస్పీ శబరీష్



చిట్యాల ర్యాలీలో పాల్గొన్న ఎస్సైలు హేమ, ఈశ్వరయ్య.



మల్హర్‌లో ర్యాలీలో పాల్గొన్న పోలీసులు



మంగపేటలో పాల్గొన్న ఎస్సై సూరి తదితరులు


వెంకటాపురంలో 2కేరన్‌ను ప్రారంభిస్తున్న సీఐ రమేష్


వాజేడులో ర్యాలీలో పాల్గొన్న పోలీసులు తదితరులు


ఏటూరునాగారంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కళాశాల అధ్యాపకులు

## మామను కొట్టిన అల్లుడు

● తీవ్ర గాయాలు

మహదేవపూర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి) : మతిస్థిమితం లేక మామను అల్లుడు కొట్టడంతో తీవ్రగాయాలైన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయిన అల్లుడు ఊర్లో తిరుగుతున్నట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం బస్టాండ్ ఏరియాలో అతడిని పట్టుకునేందుకు వెళ్ళగా ప్రతిఘటించిన అల్లుడు మామను తలపై కొట్టడంతో తీవ్రగాయాలైనట్లు తెలిపారు. మామను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించగా మతిస్థితమితం లేని అల్లుడిని పిచ్చాసుపత్రికి తరలించనున్నట్లు తెలిపారు.

## గంజాయి కేసులో ముగ్గురి పట్టివేత


నిందితుల అరెస్టు చూపుతున్న సీఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది

మహదేవపూర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎడపల్లి, బ్రహ్మణపల్లి గ్రామాలకు చెందిన దెబ్బ రాజ్ కుమార్, శీలం పూర్ణచందర్, కూనారపు రంజిత్ కుమార్ ముగ్గురిని గంజాయి కేసులో పట్టుకున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈమేరకు నిర్వహించి మీడియా సమావేశంలో వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎడపల్లి గ్రామ శివారు ప్రాంతంలో ముగ్గురు యువకులు అనుమానస్పదంగా కనిపించిడంతో పట్టుకోవడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ క్రమంలో పారిపోతుండగా పట్టుకుని విచారించడంతో గంజాయి సేవిస్తున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడి గంజాయికి బానిసైనట్లు చెప్పారు. వీరి వద్ద నుండి 150గ్రాముల గంజాయి, స్ప్లెండర్ బైక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## అధికారుల అవకతవకలను అరికట్టాలి

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి మునిసిపాలిటీ అధికారులు అవకతవకలకు పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ నాయకుడు ఎస్కే.సాగర్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సద్దుల బతుకమ్మకు రూ.30లక్షలు ఖర్చు చేసినట్లు చూపిస్తున్నారని, అలాగే గ్రీన్ బడ్జెట్‌కు సంబంధించిన రూ.18లక్షలను పక్కదారి పట్టించారని విమర్శలు చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు రాకేష్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మంగపేట అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి) ఇంటర్‌నెట్‌కు సంబంధించి సెల్‌ఫోన్ కంప్యూటర్ వంటి వాటి ద్వారా జరిగే సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని షీ టీం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ కె సమ్మిలాల్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలకు షీ టీం సభ్యులు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు చేస్తే 100 కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. వెంటనే పోలీసులు స్పందిస్తారని తెలిపారు. మహిళలపై ఈవ్‌టీజింగ్ కు పాల్పడితే 181 కాల్ చేయలన్నారు. పై నెంబర్లకు కాల్ చేసి ఏ సమయంలోనైనా చట్ట సహాయం పొందవచ్చని సమ్మిలాల్ తెలిపాడు. షీ టీం సభ్యులు బాలకృష్ణ మెరాజ్ స్వాతి కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ అధ్యక్షుడిగా మహేందర్



తాడ్వాయి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రొగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ తాడ్వాయి మండల అధ్యక్షుడుగా పంజాల మహేందర్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా అజ్మీర రాజన్న ను నియమించినట్లు టీపీటీఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఈ నియమ కానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గాలి కుంటు నివారణ టీకాల పంపిణీ

కాటారం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి):మండలంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాలికుంటు నివారణ టీకాల (ఎఫ్ఎండీ)పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ కుమారస్వామి పర్యవేక్షించారు. కాటారం పశువైద్యశాల పరిధిలో ఆవు, గేదె జాతి పశువులకు ఎఫ్ఎండీ వ్యాక్సినేషన్ జరుగుతున్న తీరును డీవీఏహెచ్‌వో పరిశీలించి అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. మండల వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ రమేష్, డాక్టర్ ధీరజ్, వెటర్నరీ అసిస్టెంట్ తుంగల రాజశేఖర్ ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు

వాజేడు, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మండలంలోని పేరూరు పంచాయతీకి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కోరం పగడయ్య, ఆత్మకూరి ప్రవీణ్, ఆత్మకూరి రాఘవరాజు, గొబ్బూరి రఘుపతి, కుర్సం రాంబాబు, తునూరి జయరాజుల ఆధ్వర్యంలో పలువురు శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం విక్రాంత్ మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు దంతులూరి విశ్వనాథప్రసాద్‌రాజు, దాట్ల సీతారామరాజు, వత్సవాయి జగన్నాథరాజు, ఖాజావలి, కాకర్లపూడి కళ్యాణ్, నల్లగాని రమేష్, కురసం కృష్ణమూర్తి, బందం కృష్ణ, వెంకటేశ్వరు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

ఏటూరునాగారం, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రానికి చెందిన గుండారపు రాజు కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. గత ఐదు రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండారపు రాజు తండ్రి గుండారపు ముత్తయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో నాయకులు ముత్తయ్య నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తాడూరి రఘు, కాకులమర్రి భాస్కర్ బాబు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, వావిలాల ముత్తయ్య, దేపాక శ్రీరామ్ పాల్గొన్నారు.

## చెక్‌డ్యాం నిర్మాణం కుందనపల్లికి శాపం

టేకుమట్ల, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుమ్మడవెల్లి - రామకిష్టాపూర్ (వి) గ్రామాల మధ్య నిర్మించిన చెక్‌డ్యాం కుందనపల్లి గ్రామానికి శాపమైందని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పొన్నం భిక్షపతి గౌడ్ ఆరోపించారు. చెక్ డ్యాం నిర్మించే ముందు స్టోరేజీ సామర్థ్యం, బ్యాక్ వాటరు వలన కల్గే నష్టాలు తదితర అంశాలపై ఆలోచించవలసిన అధికారులు అవేమీ ఆలోచించకుండా నిర్మాణం చేసి ఓదిలేసినంటున్నారని ఆరోపించారు. భారీ వర్షం కురిస్తే చాలు కుందనపల్లి గ్రామస్థులు భయాందోళనకు గురైవుతున్నారన్నారు. కుందనపల్లి ముంపు సమస్యను పరిష్కరించాలని ఆయన శుక్రవారం కలెక్టర్ రాహుల్ శర్మకు కలిసి వినవించారు.

## రాపల్లికోట గ్రామస్థుల శ్రమదానం

మహదేవపూర్ రూరల్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాపల్లికోట-సూరారం మార్గంలోని పిచ్చిమొక్కలను రాపల్లికోట యువకులు, గ్రామస్థులు శ్రమదానం చేసి తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు విరివిగా పెరగడంతో వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులకు గురవుతుండడంతో శ్రమదానికి పూనుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పిచ్చిమొక్కలతో తరుచూ ప్రమాదాలు సంభవిస్తున్నట్లు వారు తెలిపారు.

## దళితబంధు జిల్లా అధ్యక్షుడి అరెస్టు

మల్హర్, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి) : దళితబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన దళితబంధు జిల్లా అధ్యక్షుడు నౌళ్ల సంపత్ శుక్రవారం పేర్కొన్నారు. గతరాత్రి సంపత్‌ను కొయ్యూర్ పోలీసులు అరెస్టు చేసి కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. దళితబంధు నిధుల విడుదలతో పాటు అంబేద్కర్ అభయహస్తం అములు చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు ఇంటి ముట్టడి చేయాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో కాటారం సబ్ డివిజన్ వ్యాప్తంగా దళితబంధు లబ్దిదారులను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. ఉప ముఖ్యమంత్రి నియోజక వర్గం, హుజురాబాద్ నియోజక వర్గంలో దళితబంధు లబ్దిదారులకు నిధులను విడుదల చేశారన్నారు. కాని మంథని నియోజక వర్గంలో మంత్రికి ఎన్నిసార్లు తమగోడు వినిపించిన నిధులు విడుదల చేయకపోవడం శోచనీయన్నారు. తనతో పాటు మండల నాయకుడు మంథని సమ్మయ్యను అరెస్టు చేసినట్లు తెలిపాడు.

### బీఆర్ఎస్, బీఎస్పీ నేతల ముందస్తు అరెస్ట్

కాటారం : దళిత బంధు సాధన సమితి సభ్యులతో పాటు బీఆర్ఎస్, బీఎస్పీ నేతలను శుక్రవారం తెల్లవారుజామున ముందస్తు అరెస్ట్ చేశారు. దళిత బంధు సాధనసమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇంటి ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య, దుర్గారావు తదితర దళిత నేతలను అదుపు లోకి తీసుకుని స్టేషన్‌కు తరలించి అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడిచిపెట్టారు. ఈ సందర్భంగా కిరణ్, రాజబాబు, సమ్మయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన దళితబంధు ఖాతాలను ఫ్రీజింగ్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన అభయ హస్తం కూడా ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

మహాముత్తారం, అక్టోబరు31(ఆంధ్రజ్యోతి): మండలంలోని యామన్‌పల్లి గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పిలుమరి సంపత్ శుక్రవారం బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా యామన్‌పల్లి గ్రామంలో పార్టీ కండువా కప్పి సంపత్‌ను ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ మార్క రాముగౌడ్, మాజీ ఎంపీపీ మెండా వెంకటస్వామి, నాయకులు ఆర్. స్వామి,కొండాల్‌రెడ్డి, శ్రీపతి సురేష్, చీకట్ల లింగయ్య, బోడ బాలాజీ, వెంకటయ్య, ధరమ్‌సింగ్,మల్లయ్య, సీతరాజయ్య, కాటంరాజు, సత్తయ్య, సమ్మయ్య, రాజేష్ పాల్గొన్నారు

## హరీష్‌రావుకు శ్రీహర్షిణి పరామర్శ


హరీష్‌రావును పరామర్శిస్తున్న జక్కు శ్రీహర్షిణి తదితరులు

కాటారం, అక్టోబరు 27(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును భూపాలపల్లి మాజీ జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ దంపతులు శుక్రవారం పరామర్శించారు. నాలుగు రోజుల క్రితం హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణరావు మృతి చెందగా ఆయన చిత్రపటం వద్ద నివాళుల ర్పించిన జడ్పీ చైర్‌పర్సన్ అనంతరం హరీష్‌రావును పరామర్శించి ప్రగాడ సంతాపం తెలిపారు.

## మృతుల కుటుంబాలకు నాగుర్ల పరామర్శ

మొగుళ్లపల్లి, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేదర మెట్ల, ఇస్సిపేట గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బాధిత కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమి షన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు శుక్రవారం పరా మర్శిం చారు. మేదరమెట్ల గ్రామానికి చెందిన పెంతల ఆగమ్మ, ఇస్సిపేట మాజీ సర్పంచ్ వీరరాఘవులు తల్లి గౌరిశెట్టి వెంకటలక్ష్మి, అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త తంగళ్లపల్లి సతీష్‌ల కుటుంబసభ్యులను ఆయన పరామర్శించి సానుభూతి వ్యక్తంచేశారు. ఆయన వెంట చిట్యాల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, నాయకులు యారా బాల్‌రెడ్డి ఉన్నారు.

## రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

మహాముత్తారం, అక్టోబ రు31(ఆంధ్రజ్యోతి): మండలంలోని స్తంభ ంపల్లి (పీపీ), మీనాజీపేట. మహా ముత్తారం గ్రామాలలో తుఫాన్‌తో దెబ్బ తిన్న వరి పత్తి పంటలను బీజేపీ నాయకులు శుక్రవారం పరిశీ లిం చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పూర్ణచందర్, ప్రధాన కార్యద ర్శులు ఎండీ. రిఫి, మానేటి శేఖర్, ఉపాధ్యక్షులు పసుల శివ, సదువలిరావు, యువమోర్చ నవీన్‌నాయక్, కోశాధికారి నితీన్, నాయకులు కిశోర్, వంశీ, ఉదయ్, లచ్చన్న, అరుణ్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన

కాటారం, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి):మండలంలోని పలు గ్రామాల పరిధిలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పత్తి, వరి పంటలను శుక్రవారం ఏవైఓ ఎస్ఎం ఎస్ పూర్ణిమ, ఏఈవోలు రాజన్న, ఆస్మా, దీపక్, రాంబాబు, యోగిత పరిశీలించారు. భారీ వర్షానికి నేలవాలిన వారి, తడిసి ముద్దైన పత్తిని పరిశీలించి నష్ట నివారణ చర్యలను రైతు లకు తెలిపారు. అధిక తేమతో పత్తి కాయలు కుళ్లి పోతాయని, పత్తి రంగు మారి నాణ్యత దెబ్బతింటుందని, దీని నివారణకు ఎకరాకు ప్రొఫికోనాజోల్ మందును 200మి.మీ చొప్పున పిచికారీ చేసుకోవాలన్నారు.నేలవాలిన వరిని నిలబెట్టి కట్టలుగా కట్టాలన్నారు. తెగుళ్ల నివారణకు ఎకరా కు 250-300గ్రాములు సాఫ్, స్ప్రింట్ పిచికారీ చేయాలన్నారు. నేలవాలిన ధాన్యం మొలకెత్తకుండా లీటర్‌నీటిలో ఉప్పు ద్రావణాన్ని కలిపి చల్లాలని వెల్లడించారు.

## గిరిజన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి


నేల వాలిన పంటను పరిశీలిస్తున్న తుడుం దెబ్బ నాయకులు

తాడ్వాయి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): చేతికి వచ్చిన పంటలపై మొంథా తుపాన్ కారణంగా పంట నష్టపోయిన గిరిజన రైతులను ప్రభుత్వం ఆదుకో వాలని ఆదివాసి సంఘం తుడుం దెబ్బ ఏటూర్ నాగారం డివిజన్ కార్యదర్శి కొప్పుల జగన్నాథరావు, మండల అధ్యక్షుడు మోకాళ్ల వెంకటేష్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆదివాసి సంఘాల నాయకులతో కలిసి పర్యటించారు. ఈ క్రమంలో అకాల వర్షాలకు దెబ్బ తిన్న పంట పొలాలను తిరిగి పరిశీలించారు. పలు సంఘాల నాయకులు గొంది సాంబశివరావు, వట్టం రమేష్, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి


గోవిందరావుపేటలో ఇందిరాగాంధీ విగ్రహానికి మాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 31 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో భూపాలపల్లిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భట్టు కర్ణాకర్ హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు పోతర్ల ప్రేంకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టివాడ సురేష్, నాయకులు వినోద్, శ్రీకాంత్, మహేష్, ప్రవీణ్, రాజు, స్వాతి, కిరణ్, రాజేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

● గోవిందరావుపేట : ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ అనేక సంస్క రణలు ప్రవేశ పెట్టారని, బ్యాంకుల జాతీయీ కరణ, రాజభరణాల రద్దు, అణు పరీక్షలను చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, మద్దాలి నాగమణి, జెట్టి సోమయ్య, రస్పూత్ సీతారాం నాయక్, తేళ్ల హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### మహాముత్తారంలో ..

మహాముత్తారం, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో దివంగత ప్రధాని ఇందిరాగాంధి వర్ధంతని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆమె చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మహాముత్తారంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

